

టీడీపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేష్ నియామకానికి హృదయపూర్వక శుభాకాంక్షలు. కార్యకర్త తరువాతే నాయకుడు అన్న భావంతో పనిచేస్తూ, పార్టీని కుటుంబంలా చూసుకునే నాయకత్వం ఆయనది. కార్యకర్తలకు అండగా నిలిచిన కృషికి ఈ పదవి తగిన గుర్తింపు.

**ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ**


గురువారం 16.04.2026

INK OF TRUTH


# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 33 సంచిక - 359 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00


# నరేంద్ర మోదీ పేరు సువర్ణాక్షరాలతో...

**• మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులకు ఎన్డీయే మద్దతు • అమరావతిలో కూటమి నేతల కీలక సమావేశం**



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాసంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల నేతల సమావేశం జరిగింది. మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులకు కలిసి కట్టుగా మద్దతు ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు.
సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ నెల 17న అన్ని పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిసి అమరావతి వేదికగా మహిళా బిల్లును ప్రత్యక్షంగా వీక్షించేలా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. వైసీపీ సహా రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలను, మహిళా ప్రముఖులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించాలని తీర్మానించారు. లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన వెంటనే అక్కడే మద్దతు తెలుపుతూ కార్యక్రమం నిర్వహించాలని నేతలు నిర్ణయించారు. ఢిల్లీలో జరుగుతున్న పరిణామాలపై దాదాపు రెండున్నర గంటల పాటు విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లుపై వివరణలు పొందారు. దక్షిణాది రాష్ట్రాలకు 50 శాతం సీట్ల పెంపు లేదన్న వాదనలపై కేంద్ర నాయకత్వం నుంచి స్పష్టత తీసుకున్నట్లు సీఎం తెలిపారు. కేంద్ర మంత్రులు, ముఖ్యంగా కిరణ్ రిజిజుతో చర్చించి వివరాలు తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రోరేటా విధానంలోనే సీట్ల పెంపు జరుగుతుందని, దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదని కేంద్రం స్పష్టం చేసినట్లు తెలిపారు. మిగతా 2లో...



## నారా లోకేష్‌కు ఆలపాటి రాజేంద్రప్రసాద్ శుభాకాంక్షలు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** తెలుగుదేశం పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నియమితులవడం పట్ల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.
తండ్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వ లక్షణాలను, పరిపాలనా దూరదృష్టిని లోకేష్ వారసత్వంగా అందిపుచ్చుకుని సమర్థ నాయకుడిగా ఎదుగుతున్నారని కొనియాడారు. పార్టీ పట్ల నిబద్ధత, ప్రజల పట్ల బాధ్యతతో ఆయన ముందుకు సాగుతున్న తీరు ఆదర్శప్రాయమని అన్నారు.
విద్యాశాఖలో సంస్కరణలు తీసుకువస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యతను పెంచడం, డిజిటల్ విద్యను విస్తరించడం వంటి చర్యలు రాష్ట్ర భవిష్యత్తుకు దోహదపడతాయని పేర్కొన్నారు. యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించడం ద్వారా వారి భవిష్యత్తును బలోపేతం చేస్తున్నారని తెలిపారు. ఐటీ రంగంలో పెట్టుబడులను ఆకర్షిస్తూ ఉపాధి అవకాశాలను పెంచడం ద్వారా మిగతా 2లో...

## టీడీపీలో నూతన శకం..


### జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేష్



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** తెలుగుదేశం పార్టీని రాబోయే 2029 ఎన్నికలకు సమరోత్సాహంతో సిద్ధం చేసే క్రమంలో అధినేత నారా చంద్రబాబు నాయుడు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. పార్టీ జాతీయ, రాష్ట్ర కమిటీలను ప్రకటిస్తూ.. విధేయతకు, కష్టపడే తత్వానికి పెద్దపీట వేశారు.
**లోకేష్‌కు జాతీయ బాధ్యతలు.. పల్లాకు రాష్ట్ర పగ్గాలు :** పార్టీలో నూతన నాయకత్వాన్ని ప్రోత్సహించే దిశగా మంత్రి నారా లోకేష్‌ను జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించారు. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావును కొనసాగిస్తూ పార్టీ పట్ల ఆయనకున్న అంకితభావాన్ని గుర్తించారు. ఈ నూతన కార్యవర్గంలో చంద్రబాబు నాయుడు సామాజిక సమీకరణాలకు అత్యంత ప్రాధాన్య తనిచ్చారు. మొత్తం 185 మందితో కూడిన రాష్ట్ర కమిటీలో 122 స్థానాలను బడుగు, బలహీన వర్గాలకే కేటాయించి సామాజిక విప్లవానికి తెరలేపారు. ఇందులో బీసీలకు 77, ఎస్సీలకు 25, ఎస్టీలకు 7 మరియు మిగతా 2లో...

## కదిరి అగ్ని ప్రమాద బాధితులకు అండగా బీజేపీ

- **బాధితులకు సహాయ సహకారాలు అందించాలని జిల్లా నేతలకు మాధవ్ ఆదేశం**



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** శ్రీ సత్యసాయి జిల్లాలోని కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లిలో జరిగిన గ్యాస్ సిలిండర్ పేలుడు ఘటనపై బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, వారి కుటుంబాలకు ధైర్యం కలగాలని ఆకాంక్షించారు.
గాయపడిన వారికి ప్రభుత్వం అత్యుత్తమ వైద్య సేవలు అందించి ప్రాణాలు కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబాలకు తగిన ఆర్థిక సహాయం ప్రకటించాలని డిమాండ్ చేశారు.
ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని 2లో

## సెప్టెంబర్ నాటికి పెండింగ్ గృహాలన్నీ పూర్తి కావాలి



- **జూన్ నెలాఖరుకు 50 శాతం లక్ష్యాలను చేరుకోవాలి**
- **గృహ నిర్మాణ పథకాల పురోగతిపై ఉన్నతాధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్**
- **గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి**

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న గృహ నిర్మాణ పనులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన చేపట్టి, వచ్చే సెప్టెంబర్ నాటికి పూర్తి చేయాలని గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అధికారులను ఆదేశించారు. బుధవారం గృహ నిర్మాణ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పథకాల వారీగా పురోగతిని సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆప్షన్-3 గృహాలపై ప్రత్యేక దృష్టి సారించిన మంత్రి, ఆప్షన్-3 కింద నిర్మిస్తున్న గృహాలన్నింటినీ సెప్టెంబర్ నాటికి పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నిర్మాణాల్లో నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని సూచించారు. అలాగే జూన్ నెలాఖరు నాటికి కనీసం 50 శాతం పురోగతి సాధించాలని అధికారులను ఆదేశించారు. 2 లో..

## నీటి భద్రత కోసం జలధార యాక్షన్ ప్లాన్



- **పోలవరం నీటి వినియోగంపై ముందే ప్రణాళిక**
- **నేరడి బ్యారేజ్, చింతలపూడి మెయిన్ కెనాల్‌కు త్వరలో టెండర్లు**
- **జూన్ చివరి కల్లా వెలిగొండ స్టేజ్ 1 పనులు పూర్తి కావాలి**
- **జల వనరుల శాఖ పై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** పోలవరం ప్రాజెక్టు పూర్తి కాగానే గోదావరి జలాలను కుడి, ఎడమ కాలువల ద్వారా తరలించి వాటిని ఏయే అవసరాలకు, ఎంత మేర వినియోగించుకోవాలనే దానిపై ఓ నిర్దుష్టమైన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. కుడి, ఎడమ ప్రధాన కాలువలకు అనుసంధానంగా ఉన్న రిజర్వాయర్లు, చెరువులు నింపేలా ప్రణాళిక చేయాలని సీఎం సూచించారు. మిగతా 2లో...

## నేటి నుంచి 'జనగణన 2027' ప్రారంభం




- **ప్రజల భాగస్వామ్యంతో సమగ్ర డేటా సేకరణకు శ్రీకారం**
- **ఆంధ్రప్రదేశ్ జనగణన కార్యకలాపాల సంచాలకులు జె.నివాస్**

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ప్రపంచంలోనే అతిపెద్ద గణాంక కార్యక్రమమైన జనగణన 2027 ప్రారంభానికి ఆంధ్రప్రదేశ్ లో రంగం సిద్ధం అయిందని, ఈ నెల 16 నుంచి మొదటి దశగా ఇండ్ల జాబితా మిగతా 2లో...

## లోకేష్ కృషికి దక్కిన ఇంటర్ ఫలితం

- **ప్రభుత్వ కళాశాలల్లో పెరిగిన ఉత్తీర్ణత**
- **12 ఏళ్ల తరువాత మొదటి సంవత్సరం 77% ఉత్తీర్ణతతో సరికొత్త రికార్డు**
- **ప్రభుత్వ కాలేజీల్లో ఫస్టియర్ గతేడాది కంటే 8 శాతం పెరిగి 66 శాతం ఉత్తీర్ణత నమోదు**
- **ఇంటర్ విద్యార్థులకూ మధ్యాహ్న భోజనం, సర్వేపల్లి రాధాకృష్ణ కిట్లు పంపిణీ**
- **కళాశాలల్లో సౌకర్యాల కల్పన**
- **విద్యాశాఖా మంత్రిగా నారా లోకేష్ ప్రణాళిక, పర్యవేక్షణతో ఉత్తమ ఫలితాలు**



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** విద్యాశాఖ సాధించిన ఫలితాలు చూస్తే వివాదాలే ఎక్కువ మిగతా 2లో... అని పేరుపడింది. విద్యాశాఖ ఎవరు తీసుకున్నా సవాల్ స్వీకరించినట్టే. కష్టం అంటే ఇష్టంగా భావించి..కష్టాలను నేర్పు-ఓర్పుతో అధిగమించే చాలెంజ్ కింగ్ నారా లోకేష్ విద్యాశాఖను చేపట్టి పెను సవాల్ స్వీకరించారు. విద్యావ్యవస్థలో వేళ్లూనుకున్న సమస్యలను పరిష్కరించారు. సంస్కరణలకు నాంది పలికారు.

## ఈ అవకాశం నా అదృష్టంగా భావిస్తున్నా...!

- **పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా కష్టపడతా**
- **నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా**
- **చంద్రగిరి నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో యువనేత లోకేష్**




**చంద్రగిరి (జర్నలిస్ట్ ఫైల్) :** తెలుగుదేశం పార్టీ అధిష్టానం నాకు ఇచ్చిన అవకాశాన్ని అదృష్టంగా భావిస్తున్నా... పార్టీ బలోపేతం కోసం శాయశక్తులా కష్టపడతా, శక్తివంచన లేకుండా పనిచేస్తానని తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎంపికైన నారా లోకేష్ పేర్కొన్నారు. చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... -నాకు ఈ అవకాశం రావడానికి కారణమైన కార్యకర్తలందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు... నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను- అని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎంపికైన యువనేత లోకేష్ తొలిసారిగా తమ ప్రాంతానికి రావడంతో చంద్రగిరి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పూలమాలలతో ముంచెత్తారు. మిగతా 3లో...

## ఆకలి తీరితేనే నిజమైన అభివృద్ధి

- **అన్నార్తులకు అండగా అన్న క్యాంటీన్లు**
- **ఆహార భద్రత కోసమే ప్రజా ప్రభుత్వం కృషి**
- **గతంలో అన్నదానాన్ని అడ్డుకున్న గొడ్డలి పార్టీ**
- **ధరణికోటలో అన్న క్యాంటీన్ ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు**


3లో

**ధరణికోట (జర్నలిస్ట్ ఫైల్) :** పేదల ఆకలి తీరిస్తేనే అభివృద్ధి సాధించినట్టు విశ్వసిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎంత అభివృద్ధి సాధించినా పేదలకు పట్టెడన్నం లేకపోతే అది వృధా అని ఆయన వ్యాఖ్యానించారు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా అన్నార్తుల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసినట్టు వివరించారు. పలనాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం, ధరణికోటలో కార్మికులతో కలిసి సీఎం చంద్రబాబు అన్న

## లక్షలాది ఎకరాల ప్రజల ఆస్తిని బడా కంపెనీలకు ధారాదత్తం చేయడాన్ని ఆపండి



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) :** నేటి ప్రభుత్వం లక్షలాది ఎకరాల ప్రజల ఆస్తిని అభివృద్ధి పేరుతో బడా కంపెనీలకు దారాదత్తశీ చేయడాన్ని ఇకనైనా ఆపాలని మాజీ మంత్రివర్యులు వడ్డే శోభనాద్రీశ్వరరావు డిమాండ్ చేశారు. ఈనెల 13వ తేదీన గుంటూరులోని పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో అక్రమ భూ కేటాయింపులపై జరిగిన చర్చా గోష్టికి జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. వడ్డే శోభనాద్రీశ్వరరావు ప్రసంగిస్తూ రాష్ట్రంలోని 26 లక్షల ఎకరాల అసైన్డ్ భూమిని పేదల నుండి లాక్కుని బడా కంపెనీలకు సోలార్ విద్యుత్ లాంటి వాటికి కట్టబెట్టాలని చూస్తున్నారన్నారు.

ప్రభుత్వ ఆస్తులకు ధర్మకర్తగా మాత్రమే ఉండాల్సిన ప్రభుత్వం 99 పైసలకే 99 సంవత్సరాలకు ప్రభుత్వ భూములను ఇవ్వడం సహేతుకం కాదన్నారు. హైదరాబాద్ లో అంతర్జాతీయ ఆర్బిట్రేషన్ ప్రైవేట్ కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన భూములను సుప్రీంకోర్టు తిరస్కరించడాన్ని గుర్తు చేశారు. అక్రమ భూ కేటాయింపులపై తాము వేసిన రిట్ పిటేషన్ ఈనెల 27వ తేదీ హైకోర్టు లో విచారణకు రానున్నదని ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయలేదన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం బెజవాడ స్వరాజ్ మైదానాన్ని ప్రైవేట్ కంపెనీలకు ఇవ్వాలని చూస్తే హైకోర్టు తిరస్కరించిందన్నారు. పిపిపి పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వం బృహత్తర నగర ప్రణాళిక పేరుతో రెండు లక్షల 36వేల ఎకరాల ప్రభుత్వ భూమిని పెద్దపెద్ద కంపెనీలకు నామమాత్రపు ధరలకు అందించాలనే కుట్ర జరుగుతుందన్నారు. 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణాలకు 5 వేల కోట్లు అందించలేని ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్ పేరుతో 140 మీటర్ల వెడల్పుతో, 189 కిలోమీటర్ల రహదారిని నిర్మించడం ఎలా సాధ్యమౌతుందని ప్రశ్నించారు. నిర్మాణంలో ఉన్న 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలల 600 ఎకరాలను బడా వైద్య సంస్థలకు అందించాలనే కుట్రను భగ్నం చేశామన్నారు. ప్రతి ఇళ్ళు, వ్యాపార సంస్థ, ఆఫీసులు, కర్మాగారాల పై సోలార్ విద్యుత్ ను ఉత్పత్తి చేయగలిగితే విద్యుత్ సమస్యను అధిగమించగలమని, అలా కాకుండా సోలార్ విద్యుత్ పేరుతో వేలాది ఎకరాలు ప్రైవేట్ విద్యుత్ సంస్థలకు అందిస్తే విద్యుత్ పంపిణీలో లైన్ లాస్ ఉంటుందన్నారు. 2013 భూ సేకరణ చట్టాన్ని తుంగలో తొక్కి ఆ చట్టం స్ఫూర్తిని రాష్ట్రప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. మాజీ మంత్రివర్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పేర్ని నాని ప్రసంగిస్తూ 26 వేలకోట్ల రూపాయల సబ్సిడీ తోపాటు వందలాది ఎకరాలు కేటాయించిన గూగుల్ డేటా సెంటర్ వలన ఆంధ్రప్రదేశ్ కు ఏమి లాభం చేగూరుతుందో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు తెలపాలన్నారు. లులు కంపెనీ అహ్మదాబాద్ వేలం ద్వారా భూములు కొనుక్కుని వ్యాపారం చేస్తుంటే విశాఖపట్నంలో ఉచితంగా 13.74 ఎకరాలు లులు కంపెనీకి ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించారు. నేటి ప్రభుత్వం దేవదాయ, వక్ఫ్ భూములను సైతం బడా కంపెనీలకు 99 సంవత్సరాలకు లీజుకు ఇచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లు నేటి ప్రభుత్వానికి 5 సంవత్సరాల అధికారం ఇస్తే 99 సంవత్సరాలు పాటు భూములను ఎలా ధారాదత్తం చేస్తారన్నారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ అమరావతిలో రిజర్వ్ బ్యాంక్ కు ఎకరా 4 కోట్ల చొప్పున భూముల ను అమ్మి, మరోవైపున వి.ఐ.టి. ఎస్.ఆర్.ఎం, అమృత లాంటి ప్రైవేట్ విద్యాసంస్థలకు ఎకరా 50 లక్షల రూపాయల చొప్పున 700 ఎకరాలకు పైగా కేటాయించడం పట్ల సహేతుకత లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి నేటి వరకు ఆంధ్రప్రదేశ్ లో భూములు కేటాయింపులు ఎవరెవరికి ఏయే ధరలకు అందించారో తెలుపుతూ శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. రహేజా, ఉర్స లాంటి కంపెనీలకు ఏ ప్రాతిపదికన ప్రభుత్వ భూములను కేటాయించారో తెలపాలన్నారు. గత 22 నెలలుగా దాదాపుగా భూముల కేటాయింపులు లేని మంత్రివర్గ సమావేశాలు లేవన్నారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి. రమాదేవి ప్రసంగిస్తూ జాతీయ సంపదగా ఉండాల్సిన భూమిని అభివృద్ధి పేరుతో కొద్ది మంది బడా కంపెనీలకు ధారాదత్తం చేయడం ద్వారా అసమానతలు మరింత పెరుగుతాయన్నారు.

శాసనమండలి మాజీ సభ్యులు కె. ఎస్. లక్ష్మణరావు ప్రసంగిస్తూ క్రోనీ కాపిటిలాజన్ని ప్రోత్సహిస్తూ కూటమి ప్రభుత్వం తమ అనుయాయులకు భూములను పంచి పెడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీపీ మండల్ సేన రాష్ట్ర అధ్యక్షులు డా॥ ఆలా వెంకటేశ్వర్లు, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్, విశ్రాంత అడిషనల్ డైరెక్టర్ ఎ.వి. పటేల్, వి సి కె పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. జె. విద్యాసాగర్, జన చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. ధనుంజయ రెడ్డి, ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ డి.ఎ. ఆర్. సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## ఇంటర్ ఫలితాల్లో ఎన్ఆర్ఐ రాష్ట్రస్థాయి మార్కుల ప్రభంజనం



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** ప్రణాళిక బద్ధమైన విద్యా విధానం, విద్యార్థుల, అధ్యాపకుల, సమిష్టిభాగస్వామ్య బోధనా ప్రమాణాలతో,ఎన్నారై విద్యాసంస్థలు, మార్కుల రేసులోఅప్రతిహతంగా, విజయ పథాన దూసుకు వెళ్తున్నాయని ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన విద్యార్థుల అభినందన కార్యక్రమంలో, ఎన్ఆర్ఐ సీఈవో సి హెచ్ ఉమామహేశ్వర రావు పేర్కొన్నారు రాష్ట్ర స్థాయిలో ఇంటర్ ఫలితాలు విడుదలైన నేపథ్యంలో బుధవారం స్థానిక రైల్వే స్టేషన్ రోడ్ లోని ఎన్నారై కళాశాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో, తమ సంస్థ విద్యార్థిని విద్యార్థులు సాధించిన ఫలితాలను వివరిస్తూ,మేటి మార్కులు సాధించిన విద్యార్థులను ప్రశంసిస్తూ సత్కరించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ విద్యాసంస్థల సీఈవో సిహెచ్ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ జూనియర్ ఇంటర్ లో,ఏ చంద్రిక 470 మార్కులకు 467 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ఉన్నతంగా నిలువగా, బి రూప శ్రీ, ఏ సాయి తులసి 466 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారని అన్నారు. రాష్ట్రస్థాయిలో 465 మార్కులు సాధించిన వారు 9 మంది, 464 మార్కులు 19 మంది, 460 మార్కులు 52 మంది ఉనట్లు తెలిపారు. జూనియర్ ఇంటర్ బైపిసి లో ఎల్ శ్రేయంక, 455 మార్కులకు 450 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్ సాధించినట్లు తెలిపారు. 449 పి కృష్ణ శ్రీ, పి స్మిత,వై చాముండేశ్వరి ద్వితీయ స్థానంలో ఉన్నట్లు తెలిపారు. సీనియర్ ఇంటర్ లో,హెచ్ మనస్విని, పి నవ్య నాగస్రావ్య 991 మార్కులతో, రాష్ట్రస్థాయిలో ఉత్తమ స్థానంలోనిలిచారని తెలిపారు. ఆర్. నందిత,సరోజ, పి. హర్షిణి, పి. బిందుహాసిని 990 మార్కులతో, ద్వితీయ స్థానంలో నిలిచారని అన్నారు. అదేవిధంగా 14మంది 985మార్కులసాధించగా, 24మంది 980మార్కులతో, ఎన్నారై కీర్తి ప్రతిష్టలను పెంచారని చెబుతూ, విజేతలను వారి తల్లిదండ్రుల సమక్షంలో ప్రశింశిస్తు సత్కరించారు. సీనియర్స్ బైపిసి విభాగంలో షేక్ మనీషా వెయ్యి మార్కులకు 988మార్కులతో టౌన్ ఫస్ట్, ఇద్దరికి 985మార్కులు, 5గురుకి 980మార్కులు, 11మంది 970మార్కులు సాధించి ఎన్నారై స్థాయిని మరింత ఉన్నతం చేశారు. విజేతల అభినందన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే కృష్ణారెడ్డి, ఎన్. శివన్నారాయణ, పి కిషోర్, ఎల్. భాస్కర్, ఎన్. వెంకటేశ్వర్రావు, కె. సురేష్ బాబు,డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లాజర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆకలి తీరితేనే నిజమైన అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

క్యాంటీన్‌ను ప్రారంభించారు. ధరణికోటలో ఏర్పాటు చేసిన రూరల్ అన్న క్యాంటీన్ ప్రారంభించిన అనంతరం రూ. 5 వెచ్చించి టోకెన్ కొనుగోలు చేసిన ముఖ్యమంత్రి కార్మికులతో కలిసి భోజనం చేశారు. అంతకముందు క్యాంటీన్‌కు వచ్చిన పేదలు, కార్మికులకు ఆయన స్వయంగా భోజనం వడ్డించారు. లబ్దిదారులతో ముచ్చటిస్తూ అన్న క్యాంటీన్‌లోనే సీఎం ఆహారాన్ని తీసుకున్నారు. అన్న క్యాంటీన్లలో అందిస్తున్న భోజనం రుచి, శుభ్రత, నాణ్యతల గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "కడుపు నిండితేనే నిజమైన అభివృద్ధి నేను నమ్ముతాను. అందుకే పేదవాడి ఆకలికి తీర్చడానికి ప్రజాప్రభుత్వం అన్న క్యాంటీన్లు తెచ్చింది. పేదవాడికి పట్టెడన్నం పెట్టడమే నా రాజకీయం అని ఎన్టీఆర్ రూ. 2 లకే కిలో బియ్యం ఇచ్చి ఆహార భద్రత పథకానికి నాంది పలికారు. నిత్యాన్నదాతగా డొక్కా సీతమ్మ పేరు అజరామరం. ఆకలి అన్న వాళ్ల కాదనకుండా అన్నం పెట్టడం మన సంస్కృతిలోనే ఉంది. సంక్షేమం అనేది తెలుగుదేశం పార్టీ సిద్ధాంతంలోనే ఉంది. నాటి రెండు రూపాయల కిలో బియ్యం నుంచి నేటి అన్నా క్యాంటీన్ల వరకు ఆహార భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. 2024లో అధికారంలోకి రాగానే రాష్ట్ర వ్యాప్తంగా అన్నక్యాంటీన్లు ఏర్పాటు చేశాం. ముందుగా పట్టణ ప్రాంతాల్లో అన్నక్యాంటీన్లు ప్రారంభించాం. ఇవాల్టి నుంచే గ్రామీణ ప్రాంతాల్లో 62 అన్నక్యాంటీన్లు అందుబాటులోకి వచ్చాయి. ఇప్పటికే పట్టణాల్లో 204,



గ్రామాల్లో 65 కలిపి ఈ సంఖ్య 269కి పెరిగింది. త్వరలో మరో 5 క్యాంటీన్లు సిద్ధం అవుతున్నాయని" సీఎం స్పష్టం చేశారు.

**అక్షయ పాత్రకు అభినందనలు :** "అన్న క్యాంటీన్లకు నిరంతరం ఆహార సరఫరా చేస్తున్న అక్షయపాత్ర ఫౌండేషన్‌ను అభినందిస్తున్నాను. 25 ఏళ్లుగా ఈ ఫౌండేషన్ 500 కోట్ల భోజనాలను సరఫరా చేసింది. అన్న క్యాంటీన్లలో రూ. 5కే అందిస్తున్న భోజనం పేద వాళ్లు, ఆటోడ్రైవర్లు, ముఠా కార్మికులు, కూలీలకు ఆసరాగా నిలుస్తోంది. పేదవాళ్లకు వచ్చే కొద్దిపాటి డబ్బులతో బయట హోటల్‌లో తినడం ఆర్ధికంగా ఎంత భారమో నాకు తెలుసు. అన్న క్యాంటీన్ల ఏర్పాటుతో వారి డబ్బు ఆదా అయ్యి ఇతర అవసరాలకు ఉపయోగపడుతుంది. అన్నక్యాంటీన్లలో సరఫరా చేసే భోజనానికి రుచి, శుభ్రత, నాణ్యతకే ప్రథమ ప్రాధాన్యం. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనాలతో మూడు పూటలా ఆకలి తీర్చుకునే అవకాశం కల్పించాం. ఒక్కో అన్నా క్యాంటీన్‌లో రోజుకు సగటున 1,013 మంది ఆహారాన్ని తీసుకుంటున్నారు. దీని నిర్వహణ కోసం రూ. 26,250 ఖర్చు అవుతుంది. ప్రస్తుతం రాష్ట్రంలోని అన్న క్యాంటీన్ల ద్వారా రోజుకు 2.10 లక్షల మంది భోజనాలు చేస్తున్నారు. దీనికోసం రోజుకు రూ. 54 లక్షలకు పైగా వ్యయం అవుతోంది. ఇప్పుడు కొత్తగా పెట్టిన 62 గ్రామీణ అన్న కాంటీన్లలో ఆహార సబ్సిడీకి రోజుకు మరో రూ. 18 లక్షలు, ఏడాదికి రూ. 58 కోట్లు అవుతుంది. కొత్త క్యాంటీన్ల నిర్మాణానికి రూ. 43 కోట్ల వ్యయం అయ్యింది. గడచిన 21 నెలల్లో అన్నక్యాంటీన్లలో 8.80 కోట్ల భోజనాలు చేశారు. ఇప్పటి వరకూ అన్నక్యాంటీన్ సబ్సిడీ కోసం రూ. 243 కోట్ల మేర ఖర్చు చేశాం" అని ముఖ్యమంత్రి అన్నారు.

**పేదల పొట్టగొట్టిన గత పాలకులు :** "గత పాలకులు ఆకలి తీర్చే అన్నపూర్ణ వంటి అన్న క్యాంటీన్లపైనా దాడులు చేశారు. పేదల కడుపు నింపుతున్న పథకాన్ని నిలిపివేశారు. వ్యక్తులు, సంస్థలు స్వచ్ఛందంగా అన్నదానం చేస్తుంటే దానిలో మట్టి పోసి, దాడులు చేసి అడ్డుకున్నారు. వైసీపీకి కావాల్సింది విధ్వంసం, హింస, కూల్చడం, నరకడం, నాశనం చేయడమే. ఏ రాజకీయపార్టీ అయినా ప్రజలకు ఏం చేస్తామో చెబుతుంది. కానీ వైసీపీ మాత్రం రప్పా రప్పా చేస్తాం, 2029లో విధ్వంసం చూపిస్తాం అంటూ బెదిరింపులకు పాల్పడుతోంది. అందుకే ఆ పార్టీ పేరు గొడ్డలి పార్టీగా మార్చుకోవాలి. ఒక రాజకీయ పార్టీగా ఉండే అర్హత ఆ పార్టీకి లేదు అని "ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఇంఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రవీణ్, కలెక్టర్ కృతికా శుక్లా, తదితరులు పాల్గొన్నారు.

# ఈ అవకాశం నా అదృష్టంగా భావిస్తున్నా...!

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం లోకేష్ మాట్లాడుతూ... ప్రత్యర్థులు బెదిరించినా భయపడకుండా తొడగొట్టి ఎన్నికల బరిలో నిలబడిన అంజిరెడ్డి తాత, ప్రాణం పోతున్నా ప్రత్యర్థి పేరు తన నోట పలకని తోట చంద్రయ్య, రక్తమోడుతున్నా పోలింగ్ బూతులో కూర్చున్న మంజులారెడ్డి నాకు స్ఫూర్తి. మీ అందరి త్యాగాల వల్లే 94శాతం సీట్లతో ఈరోజు మేమంతా ఇక్కడ కూర్చున్నాం.



**తప్పు చేసినవారు తప్పించుకోలేరు :** ప్రజలు, కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి, ఇబ్బంది పెట్టిన వారిపై చర్యలుంటాయని పాదయాత్రలో చెప్పా... అదే ఇప్పుడు చేస్తున్నాం. మేం వారి మాదిరిగా రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలుచేయడం లేదు. అభంశుభం తెలియని అమర్నాథ్ గౌడ్, అబ్దుల్ సలాం, తోట చంద్రయ్య వంటి వారిని నిర్దాక్షిణ్యంగా పొట్టనబెట్టుకున్నారు. దోషులపై చట్టపరిధిలో చర్యలు తీసుకుంటున్నాం.

**భక్తులపై దాడిచేసిన వారిపై చర్యలు :** మూడు రోజుల క్రితం దేవాలయానికి అడ్డుగా ఉన్న కారు తీయమని చెప్పినందుకు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మనుషులు భక్తులపై దాడిచేశారు. భక్తులపై దాడిచేస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. అటువంటి దుశ్చర్యకు పాల్పడేవారిని వదిలిపెట్టే ప్రసక్తిలేదు.

**చంద్రగిరి అంటే మాకు ప్రత్యేక ప్రేమ :** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తన రాజకీయ జీవితాన్ని చంద్రగిరి నుంచే ప్రారంభించారు. యువగళం పాదయాత్రలో చంద్రగిరి నాకు టర్నింగ్‌పాయింట్, ఈరోజు ఇక్కడే నా రాజకీయ పదోన్నతికి సంబంధించి శుభవార్త విన్నాను. అందుకే చంద్రగిరి మాకు అచ్చివచ్చిన నియోజకవర్గం.

**టీడీపీలో కార్యకర్తే అధినేత :** తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే అధినేత. ఇటీవల పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున చంద్రబాబు గారి పక్కన సామాన్య కార్యకర్తలు కూర్చున్నారు. కార్యకర్తల కోసం సుమారు రూ. 150కోట్ల బీమా సొమ్ము వెచ్చించాం. గత ప్రభుత్వంలో కేడర్ పై పెట్టిన తప్పుడు కేసులన్నీ ఎత్తేస్తాం. గతంలో పెండింగ్ లో ఉన్న బిల్లులు చాలావరకు క్లియర్ చేశాం. మిగిలినవి కూడా త్వరలో విడుదల చేస్తాం. కార్యకర్తలను ఆర్థికంగా బలోపేతం చేసే బాధ్యత మేం తీసుకుంటాం.

**కుటుంబంలో సమస్యలు సహజం :** కోటిమంది సభ్యులుగల అతిపెద్ద కుటుంబం తెలుగుదేశం. ఇంత పెద్ద కుటుంబంలో చిన్నచిన్న సమస్యలు సహజం. పార్టీలో సంస్కరణల కోసం ప్రత్యర్థులపై కంటే 5రెట్లు అధికంగా నేను పార్టీలో పోరాడాను. నమ్మిన సిద్ధాంతం కోసం కేడర్ కలసికట్టుగా కష్టపడి పనిచేయాలి. అలిగి ఇంట్లో పడుకుంటే నష్టపోయేది మనమే.

**క్లస్టర్ ఇన్చార్జి, టిడిపి మండల అధ్యక్షుడికి పొలిట్ బ్యూరోలో చోటు :** అధునాతన టెక్నాలజీతో ప్రతి కార్యకర్త చేసే పనిని ట్రాక్ చేస్తున్నాం. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను మై టిడిపి యాప్ ద్వారా గుర్తించి, సముచిత స్థానం కల్పిస్తాం. తాజాగా ప్రకటించిన రాష్ట్ర కమిటీలో ఒక క్లస్టర్ ఇన్ చార్జి, మండల పార్టీ అధ్యక్షుడిని పొలిట్ బ్యూరోలోకి తీసుకున్నాం. ఎవరు ఏం చేస్తున్నారో శాస్త్రీయంగా తెలుసుకునేందుకే మైటిడిపి యాప్ ప్రవేశపెట్టాం.

**చెవిలో పువ్వును జగనే నమ్మడం లేదు :** చంద్రగిరి చెవిలో పువ్వుగా పేరొందిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని జగనే నమ్మడం లేదు. ఆయన చేతివాటం జగన్ కు అర్థమైంది. మద్యంలో 600 కోట్లు కొట్టేశాడు. దేవుడి లడ్డూలు, వస్త్రాలను సైతం అమ్ముకున్నాడు. అటువంటి అవినీతిపరుడి నుంచి చంద్రగిరి ప్రజలకు విముక్తి లభించింది. ఎమ్మెల్యే పులివర్తి నాని నియోజకవర్గంలో పనుల కోసం మా వెంట పడుతుంటాడు. గత 22నెలల్లో నియోజకవర్గంలో రూ. 900 కోట్లతో పనులకు శ్రీకారం చుట్టారు. చంద్రగిరికి పరిశ్రమలు తెచ్చే బాధ్యత నాది. చిన్నచిన్న సమస్యలను పక్కనబెట్టి టిడిపి, జనసేన, బిజెపి కేడర్ కలసికట్టుగా ప్రత్యర్థులపై పోరాడాలి.

**అభివృద్ధి-సంక్షేమంలో దూసుకెళ్తున్నాం :** ఇండియా టుడే కాంక్లేవ్ లో నేను మళ్లీ గెలుస్తామని చెబితే... పవనన్న ఫోన్ చేసి 3సార్లు వరుసగా గెలుస్తామని చెప్పాలని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రానికి లేనివిధంగా అమరావతికి ప్రధాని మోదీ చట్టబద్ధత కల్పించారు. విశాఖ స్టీల్ ప్లాంట్, పోలవరం ప్రాజెక్టుకు చేయూత అందిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులున్నా అభివృద్ధి, సంక్షేమాలను జోడెద్లబండిలా ముందుకు తీసుకెళ్తున్నాం. 150రోజుల్లో డిఎస్సీ నిర్వహించి 16వేల టీచర్ పోస్టులు భర్తీచేశాం. జాబ్ క్యాలెండర్ ప్రకారమే ఉద్యోగాలు భర్తీచేస్తాం. ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని యువనేత లోకేష్ పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో జిల్లా ఇన్ చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, చిత్తూరు పార్లమెంటు పార్టీ అధ్యక్షుడు షణ్ముఖరెడ్డి, జోనల్ ఇన్ చార్జి రాంగోపాల్ రెడ్డి, శాప్ చైర్మన్ రవినాయుడు, తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## సమరసత మారథాన్ పోస్టర్ల విడుదల చేసిన పీవీఎన్ మాధవ్



**విజయవాడ, (జర్నలిస్ట్ ఫైల్):** విజయవాడ, విశాఖపట్నంలో నిర్వహించనున్న 3కే సమరసత మారథాన్, అలాగే తిరుపతిలో జరగనున్న కబడ్డీ, వాలీబాల్ పోటీలకు సంబంధించిన గోడపత్రికలను బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా నాయకులను అభినందించిన మాధవ్, రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ మోర్చా చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. సమాజంలో సమరసత, జాతీయత విలువలను పెంపొందించే దిశగా ఈ కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు.

"మన ఊపిరిలో సమరసత, మన పరుగులో జాతీయత" అనే నినాదంతో నిర్వహిస్తున్న 3కే రన్‌లో ప్రజలు విస్తృతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. "ఒక అడుగు సమరసత వైపు, ప్రతి అడుగు ఐక్యత వైపు" అనే సంకల్పంతో ఈ మారథాన్ నిర్వహిస్తున్నట్లు వివరించారు.

కులం, మతం అనే తేడా లేకుండా భారతీయులంతా ఒక్కటేనని చాటిచెప్పడమే సమరసత రన్ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. క్రీడలు శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయని, ఇటువంటి కార్యక్రమాల ద్వారా యువతలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కుమార్ స్వామి, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ భాషా, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సర్వసిద్ధి రాజు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# పీఎం సూర్యఘర్ పథకంతో పేదల ఇళ్లలో వెలుగులు

**నిడదవోలు:** పీఎం సూర్యఘర్ పథకం ద్వారా ఆరోగ్య, పర్యావరణ పరిరక్షణతో పాటు పేద ప్రజలకు విద్యుత్ భారం తగ్గి, నిరంతరాయ విద్యుత్ అందుతుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ వెల్లడించారు. బుధవారం నిడదవోలు మండలం గోపవరం గ్రామంలోని ఎస్సీ కాలనీలో "ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన" పథకాన్ని మంత్రి దుర్గేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పథకం విస్తృత ప్రచారార్థం "సూర్యాంధ్ర ప్రగతి రథాల"ను పచ్చజెండా ఊపి ప్రారంభించిన మంత్రి దుర్గేష్ స్వయంగా లబ్ధిదారుని ఇంటికి వెళ్లి సోలార్ మీటర్ ఆన్ చేశారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కార్యక్రమం ద్వారా కలిగే లబ్ధిపై ప్రజలకు అవగాహన కల్పించారు..



ఈ సందర్భంగా గోపవరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పేద వర్గాలకు లబ్ధి చేకూర్చాలన్న సత్సంకల్పంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పీఎం సూర్యఘర్ కార్యక్రమాన్ని రూపొందించాయన్నారు. ఇదొక విప్లవాత్మక కార్యక్రమమని అభివర్ణించారు. సూర్యరశ్మిని ఒడిసిపట్టి ఆ వేడి నుండి కరెంట్ ఉత్పత్తి చేసి అది ప్రజలకు అందించాలని కేంద్రంలో ప్రధాని మోదీ, రాష్ట్రంలో సీఎం చంద్రబాబునాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆలోచించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. తద్వారా కాలుష్యాన్ని సైతం నియంత్రించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు పీఎం సూర్యఘర్ పథకం ద్వారా అయ్యే రూ. 1.25 లక్షల ఖర్చును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే భరిస్తూ పూర్తి ఉచితంగా అందిస్తున్నాయన్నారు. ఇతర కులాల వారికి రూ. 78,000 సబ్సిడీ అందుతుందన్నారు. తద్వారా ప్రతి నెలా దాదాపు రూ. 2,400 వరకు విద్యుత్ ఆదా అవుతుందని, 200 యూనిట్ల వరకు విద్యుత్ పూర్తిగా ఉచితంగా లభిస్తుందని తెలిపారు. నిడదవోలు నియోజకవర్గంలో 3 మండలాల్లో కలిపి 3,119 కనెక్షన్లు ఇవ్వడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఇందుకు ప్రజలకు కేవలం తమ మిద్దెలపై సోలార్ ప్యానెల్ పెట్టుకునేందుకు అవకాశం కల్పించాలని కోరారు. గోపవరంలో 189 ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు గానూ 159 కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. 90 శాతం మంది ఎస్సీ, ఎస్టీలు ఈ పథకాన్ని వినియోగించుకునేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రజల భాగస్వామ్యం లేకపోతే ఏ కార్యక్రమం ముందుకు సాగదన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే ఈ కార్యక్రమాలు విజయవంతం అవుతాయన్నారు. ఇదొక గొప్ప కార్యక్రమం అన్నారు.

**గోపవరం గ్రామ అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు:** మంత్రిగా, ఎమ్మెల్యేగా గోపవరం అభివృద్ధికి ఇప్పటివరకు రూ. 2.67 కోట్లు కేటాయించినట్లు మంత్రి దుర్గేష్ వివరించారు. పల్లెపండుగ 1.0 క్రింద రూ. 8.70 లక్షలు, పల్లెపండుగ 2.0 క్రింద రూ. 21.20 లక్షలు, గ్రామ సర్పంచ్ తన నిధుల నుండి రూ. 65 లక్షలు గ్రామ అభివృద్ధికి వినియోగించారన్నారు. రూ. రూ. 8.64 లక్షలతో చేపట్టిన జల్ జీవన్ మిషన్ క్రింద ఇంటింటికి కుళాయిల ద్వారా శుద్ధి చేసిన గోదావరి నీరు వస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని గతేడాది పెరవలిలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రారంభించారని గుర్తుచేశారు. విజ్జేశ్వరం, ధవళేశ్వరం నుండి ఈ గ్రామ ట్యాంకుకు నీరు అందించి తద్వారా ఇంటింటికి మంచినీరును నిరంతరాయంగా అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. డిస్ట్రిక్ మినరల్ ఫండ్ క్రింద రూ. 25 లక్షలు, 4 గోకులం షెడ్డులకు రూ. 8.90 లక్షలు. శాస్కి పనుల నిమిత్తం రూ. 64 లక్షలు మంజూరు చేశామన్నారు. గోపవరం నుండి వయా పాత గోపవరం మీదుగా డి. ముప్పవరం వరకు 2 కి.మీల రోడ్డును నిర్మించి త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. పాత గోపవరంలో స్కూల్ మెయిన్ రోడ్డు నుండి అమ్మవారి గుడి వరకు 12 అడుగుల వెడల్పు, 120 మీటర్ల పొడవు గల సీసీ రోడ్డును రూ. 10 లక్షలతో త్వరలోనే పూర్తి చేసి ప్రారంభిస్తామన్నారు. గుబ్బాలమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి రూ. 64 లక్షల నిధులు, రూ. 1.60 కోట్లతో 100కేవీతో కూడిన 4 కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. డిప్యూటీ సీఎం వపన్ కళ్యాణ్ తో ప్రత్యేకంగా మాట్లాడి నిడదవోలు నియోజకవర్గానికి శాస్కి క్రింద అత్యధికంగా రూ. 28 కోట్లు తెచ్చానన్నారు. రూ. 5.55 లక్షల సీఎంఆర్ఎఫ్ నిధులతో గ్రామంలో పలువురు లబ్ధి పొందారని వివరించారు. రోడ్లతో పాటు డ్రైన్ల నిర్మాణం చేయాల్సి ఉందన్నారు. సీఎం నిర్ణయం అనంతరం కొత్త పెన్షన్లు అందిస్తామన్నారు.

**దిగ్విజయంగా సూపర్ సిక్స్ హామీల అమలు:** రాష్ట్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తోందని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ మరియు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాల ద్వారా ప్రజలకు చేరువవుతున్నామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు అనుభవం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయం, ప్రధాని మోదీ తోడ్పాటుతో "డబుల్ ఇంజిన్ సర్కార్" వేగంగా దూసుకుపోతోందని కొనియాడారు.

**సీఎం పర్యటన విజయవంతం చేద్దామని మంత్రి దుర్గేష్ పిలుపు**

ఈ నెల ఏప్రిల్ 18న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిడదవోలు పట్టణానికి విచ్చేస్తున్నారని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంతో పాటు, మాలకోడూరు చెరువు అభివృద్ధి, ఎస్టీపీ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయనున్నారని వెల్లడించారు. నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలని మంత్రి దుర్గేష్ పిలుపునిచ్చారు.

## ఇంటర్ ఫలితాల్లో శ్రీ వీరబ్రహ్మేంద్ర కళాశాల విద్యార్థుల విజయభేరి



బ్రహ్మంగారి మఠం (జర్నలిస్ట్ ఫైల్ ):రాష్ట్రవ్యాప్తంగా విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల విద్యార్థుల విజయభేరి మొదటి సంవత్సరం విద్యార్థులు ఆకుల భరత్ సింహా 443, కాసా స్నేహలత 438, జేచర్ల కరుణ కుమారి 382,ఆదాని వెంకట సువర్ణ 358,భూమిక 306 మార్కులతో 95 శాతం ఉత్తీర్ణత తో బ్రహ్మంగారిమఠం మండలంలో మొదటి స్థానంలో నిలిచారు ద్వితీయ సంవత్సరం లో జస్టాది జరుషా 763 గగ్గెర ప్రసన్న 709 మౌనిక 662 కీర్తన 569 మార్కులు సాధించి విజయ్ బేరి మోగించారు ఈ ఫలితాల పట్ల కళాశాల కరస్పాండెంట్ మాజీ మంత్రివర్యులు డిఎల్ రవీంద్రారెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ యస్ కే వల్లి ప్రిన్సిపల్ ముండ్లపాటి చంద్రశేఖర్ అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాకుమానులో పోషణ పక్వాడా



కాకుమాను (జర్నలిస్ట్ ఫైల్ ):ఐసీడీఎస్ కాకుమాను మండలం లో కాకుమాను నందు సెక్టార్ సూపర్ వైజర్ వెంకాయమ్మ ఆధ్వర్యంలో పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా ప్రజలకు అవగాహనా కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ వెంకాయమ్మ మాట్లాడుతూ చిన్నారులు, బాలింతలు, గర్భవతులు ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చుకోవాలని తెలియజేసారు. గర్భిణీలు, బాలింతలు మరియు 6 ఏండ్ల లోపు పిల్లలలో పోషకహర లోపాన్ని నివారించాలాన్నారు . వారిలో ఆరోగ్యాకరమైన జీవన శైలి పై అవగాహనా కల్పించడమని తెలిపారు. శిశువు జన్మించిన మొదటి వెయ్యి రోజుల ప్రాముఖ్యత గూర్చి అవగాహనా కల్పించారు. 3 నుండి 6 ఏండ్ల లోపు పిల్లలకు ఆటల ద్వారా నేర్చుకునే ప్రక్రియ ను ప్రోత్సాహించాలని తెలిపారు. పోషక విలువలున్న ఆహారాన్ని అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజలకు పలు అంశాల గురించి అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ సిబ్బంది జోగి లక్ష్మి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా ఆకుల జయసత్య



మంగళగిరి ( జర్నలిస్ట్ ఫైల్): రాజధాని అమరావతి ఉద్యమంలో విశేష కృషి చేసిన ఆకుల జయసత్య ను టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా నియామకం బుధవారం జరిగింది. 2003లో మంగళగిరి మండలం ఎర్రబాలెం ఎంపీటీసీగా ఏకగ్రీవంగా గెలుపొందగా, 2006 నుండి ఎర్రబాలెం సర్పంచ్ గా, గుంటూరు జిల్లా సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శిగా జయసత్య పని చేశారు. 2014లో మంగళగిరి మండల జడ్పీటిసి గా గెలుపొందారు. రాజధాని అమరావతి ఆవిర్భావం అనంతరం ల్యాండ్ పూలింగ్ కు 22 ఎకరాలు ఇచ్చి, రాజధాని గ్రామాలలో ముందుండి రైతులతో మమేకమై భూములు ఇప్పించటంలో క్రియాశీలక పాత్ర పోషించారు. 2020 నుండి రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. మహిళా నాయకురాలిగా అంకితభావం క్రమశిక్షణ నిబద్ధతతో పనిచేస్తున్న ఆకుల జయసత్య ను టిడిపి రాష్ట్ర కార్యదర్శి నియమితులైన సందర్భంగా పార్టీ శ్రేణులు ఘనంగా అభినందనలు తెలుపుతూ సత్కరించారు. తనను గుర్తించన సీఎం చంద్రబాబు మంత్రి నారా లోకేష్ కు జయసత్య కృతజ్ఞతలు తెలిపారు. పార్టీకి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.

## కలెక్టర్‌ను కలిసిన బార్ అసోసియేషన్



బాపట్ల (జర్నలిస్ట్ ఫైల్ ):బాపట్ల జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు విన్నకోట సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. బాపట్ల జిల్లా కోర్టు లు నూతన భవనము లు కాంప్లెక్స్ నిర్మాణం కొరకు తగిన స్థలం సేకరణ విషయం గురించి మరియు అడ్వకేట్స్, బార్ అసోసియేషన్ అవసరం లు గురించి జిల్లా కలెక్టర్ తో చర్చించడం జరిగిందని తెలిపారు . జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి నందు కు అసోసియేషన్ తరపున ధన్యవాదములు తెలియజేశారు . ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు కె రవి బాబు, ప్రధాన కార్యదర్శి సి. ప్రేంచంద్, పూర్వ అధ్యక్షులు కె. అవినాష్, మరియు వై. నరేష్, డి. హెచ్. బెంజ్,బి. స్టాన్లీ, ఎం, శ్యామల దేవి, ఏ. మాధురి,బి. నాగప్రసాద్, వై. రామకోటి, పి. మురళి కృష్ణ ఇతర అడ్వకేట్స్ పాల్గొన్నారు.

## లోకేష్ నాయకత్వంలో టీడీపీకి కొత్త ఊపు:ఎమ్మెల్యే గళ్ళా మాధవి

- సామాజిక న్యాయం, యువశక్తితో ముందుకు
- తెలుగుదేశం పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన నారా లోకేష్‌కు ఎమ్మెల్యే గళ్ళా మాధవి హార్దిక శుభాకాంక్షలు



గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :తెలుగుదేశం పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేష్ నియమితులైన సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ లోకేష్ నాయకత్వంలో టీడీపీ యువ ఉత్సాహంతో మరింత వేగంగా ముందుకు సాగుతుందని, పార్టీ చరిత్రలోనే మండల, క్లస్టర్ స్థాయి నేతలను పొలిట్ బ్యూరోలోకి తీసుకురావడం టీడీపీ ప్రత్యేకత అని తెలిపారు. కొత్త కమిటీల్లో భారీ సంఖ్యలో బడుగు, బలహీన వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించడం సీఎం నారా చంద్రబాబు నాయుడు మరియు నారా లోకేష్ చిత్తశుద్ధికి నిదర్శనమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. "కార్యకర్తే అధినేత, కష్టేఫలి" అనే సిద్ధాంతాన్ని లోకేష్ ఆచరణలో నిరూపించారని, కార్యకర్తల కష్టానికి గుర్తింపు ఇచ్చిన నాయకుడిగా చరిత్రలో నిలుస్తారని గళ్ళా మాధవి అన్నారు. పట్టుదల, క్రమశిక్షణ, నిబద్ధత, నిజాయతీతో పార్టీని బలోపేతం చేసిన లోకేష్, టీడీపీని కొత్త దిశగా తీసుకెళ్తున్నారని చెప్పారు. టీడీపీ 3.0 వెర్షన్ పార్టీ ముఖచిత్రాన్ని మార్చే క్రియేషన్‌గా మారబోతోందని, పార్టీ లక్ష్యాలను సాధించే సుశిక్షితులైన సైన్యాన్ని లోకేష్ సిద్ధం చేశారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. పార్టీ కమిటీల కూర్పులో సామాజిక న్యాయం, మహిళా ప్రాతినిధ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని, రాబోయే ఎన్నికల్లో భారీ విజయానికి ఈ కొత్త కమిటీలు తిరుగులేని శక్తిగా పనిచేస్తాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఇప్పటివరకు టీడీపీ సిద్ధాంతాలు, అభివృద్ధి, సంక్షేమ నమూనాను ఇతర పార్టీలు అనుకరించాయని, ఇకపై పార్టీ నిర్మాణంలో కూడా లోకేష్ ఆలోచనలను అనుసరిస్తారని గళ్ళా మాధవి వ్యాఖ్యానించారు.

## ఎమ్‌డిఎంఎ డ్రగ్‌తో ముగ్గురు యువకులు అరెస్ట్ : డిఎస్పీ జనార్ధనరావు



తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):స్థానిక సుల్తానాబాద్ లో డ్రగ్స్ తొ ఉన్న యువకులను మంగళవారం రాత్రి త్రీ టౌన్ పోలీసులు దాడులు నిర్వహించి మార్కెట్ యార్డ్ ఎదురుగా ఉన్న కార్ ట్రావెల్స్ వద్ద నిందితులను అదుపులోకి తీసుకున్నారు.కొందరు యువకులు బెంగళూరు నుంచి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో డ్రగ్ ను తెనాలి తెప్పించి ఇక్కడ సేవిస్తున్నట్లు గుర్తించారు. 5 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్ ను స్వాధీనం చేసుకుని ముగ్గురుని అరెస్ట్ చేసిన క్రమంలో, బుధవారం. త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసు పూర్వపరాలను డిఎస్పి జనార్ధన రావు వివరించారు. ఇందులో ప్రధానంగా మారీసుపేటలో మఠం బజార్ కు చెందిన కోట సంతోష్ కుమార్ బెంగళూరులో హోటల్ మేనేజ్మెంట్ కోర్సు చేస్తుండగా అక్కడ, డ్రగ్స్ విక్రయిస్తున్న వ్యక్తితో పరిచయం ఏర్పడి పలుమార్లు డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు విచారణలో గుర్తించామని డిఎస్పీ తెలిపారు. తెనాలి వచ్చిన తర్వాత తన స్నేహితులైన కొత్తపేటకు చెందిన గోల్నుంట్ల దత్త సాయి మహంత్, మఠం బజారుకు చెందిన రేమాల అజయ్ కుమార్ తో కలిసి బెంగళూరుకు చెందిన వ్యక్తికి, ఫోన్ పె,ద్వారా నగదు పంపి,ఐదు గ్రాముల డ్రగ్స్ తెప్పించుకున్నారు. బెంగళూరు నుండి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో డ్రగ్స్ తెనాలి రాగ,అవి తీసుకుని సుల్తానాబాద్ వద్ద గత రాత్రి సేవిస్తుండగా ఈగల్ టీం నుండి వచ్చిన సమాచారంతో త్రీ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బెంగళూరు నుండి డ్రగ్స్ పంపిన వ్యక్తితో పాటు మరో యువకుడు ఆచూకీ కోసం గాలిస్తున్నామని డిఎస్పి జనార్ధనరావు తెలిపారు. ముగ్గురు యువకులను కోర్టులో హాజరపరుస్తున్నట్లు చెప్పారు. వీరి వద్ద ఐదు గ్రాముల నిషేధిత ఎండిఎంఎ డ్రగ్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సమావేశంలో త్రీ టౌన్ సిఐ సాంబశివరావు, ఎస్సై కరీముల్లా పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో "విజ్ఞాన్" ప్రభంజనం





ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) :ఇంటర్ ఫలితాల్లో తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని విజ్ఞాన్ విద్యాసంస్థల సమన్వయకర్త గుదిమెళ్ల శ్రీకూర్మనాథ్ బుధవారం తెలిపారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వ విద్యా శాఖ విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో తమ కళాశాలకు చెందిన రెండో సంవత్సరం విద్యార్థులు ఎం. శ్రీవాణి (991), ఎం. హరిత (990), టీ. సాహితి (990), జీ. యశ్వంత్ (989), ఆర్. సాయి చరణ్ రెడ్డి (989), ఎస్‌డీ మహమ్మద్ అష్రఫ్ (989), ఎన్. వంశీ క్రిష్ణారెడ్డి (988), వై. విష్ణు (988), ఈ. వీరాంజనేయులు (988), టీ డీఎస్ఎన్‌పీ లక్ష్మణ్ నారాయణ (988), జీ. మాధురి (988), గల్లా శిరీష (988), బీ. దివ్య సువర్చల (988), డీఆర్వీ నాగ సురేఖ (988), డీ. శ్రీ విద్య (988), పీ. పూజిత (987), ఆర్. మహేశ్వరి (987), ఎస్‌కే సమీర (986), వీ. నిక్షిత (986), ఎస్. అమూల్య (986), బీ. కోమలి (985), ఎంవీ అమృత వర్షిణి (985), పీ. వర్షిణి (985), కే. శ్రీ నిఖిల (988) మార్కులు సాధించారన్నారు.

మొదటి సంవత్సరం విద్యార్థుల్లో జీ. రాకేష్ (466), ఎం. ఫణేష్ చౌదరి (466), ఎన్‌వీఏ క్రిష్ణ అభిరామ్ (465), సీహెచ్ పూర్ణ అభయ్ కౌశిక్ (465), పీ. వీరవెంకట గణేష్ (465), ఆర్. సాయి క్రిష్ణ (465), ధూళిపాళ్ల గీత లహరి (465), ముప్పరాజు ప్రసన్న లక్ష్మి (465), నవులూరి క్రిష్ణవేణి (465), ఎస్‌కే సహిర (464), వెంగిశెట్టి రంజని (464), బీ. బిందు లక్ష్మి శారద (464), చేరెడ్డి శ్రావణి (464), జీ. ప్రియ సాత్విక (464), గోనుగుంట్ల లక్ష్మీ మహేశ్వరి (464), కందుకూరి కార్తీక (464) మార్కులు సాధించారు. అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణాళికాబద్ధమైన విద్యాబోధన వల్లనే అన్ని పరీక్షల్లో తమ విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధిస్తున్నారని వెల్లడించారు. 49 ఏళ్లకుపైగా అనుభవం, అవగాహనతో తాము విద్యార్థులను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వడ్లమూడి, గుంటూరు జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ జే. మోహనరావు, వై. వెంకటేశ్వరరావు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపి పోలిట్ బ్యూరో సభ్యునిగా గుత్తికొండ ధనుంజయరావు నియామకం



మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్): చేనేత సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నేత గుత్తికొండ ధనుంజయరావు తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యునిగా బుధవారం నియమితులయ్యారు. మంగళగిరి పట్టణ ఆంజనేయ కాలనీకి చెందిన ఆయన, పార్టీ ఆవిర్భావం నుండి కార్యకర్తగా ప్రారంభమై అంచెలంచెలుగా ఎదిగి ఈ స్థాయికి చేరుకున్నారు.

చేనేత కార్మికులు, బీసీ వర్గాల సమస్యల పరిష్కారంలో ధనుంజయరావు కీలక పాత్ర పోషించారు. పార్టీలకు అతీతంగా కార్మిక సంక్షేమం కోసం కృషి చేస్తూ మంచి గుర్తింపు సంపాదించారు. మంగళగిరి పట్టణ తెలుగు నాడు చేనేత కార్మిక సంఘంలో ఉపాధ్యక్షులుగా, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులుగా 1988--1994 వరకు సేవలందించారు. 1995 నుంచి అదే సంఘంలో ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు.

2006లో ఏర్పాటు చేసిన టిడిపి రాష్ట్ర చేనేత విభాగంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా 2019 వరకు పనిచేశారు. ప్రస్తుతం టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ బీసీ వర్గాల సంఘటనలో విశేష కృషి చేస్తున్నారు.

మాదాల రాజేంద్ర ఇన్చార్జిగా ఉన్న సమయంలో చేనేత కార్మికులకు ఆరోగ్య బీమా కార్డులు అందించడంలో కీలక పాత్ర పోషించి సుమారు 3 వేల కుటుంబాలకు లబ్ధి చేకూర్చారు. చేనేత కార్మికుల వేతనాల పెంపు కోసం కూడా సంఘాలతో కలిసి పోరాటాలు నిర్వహించారు.

అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ కార్యదర్శిగా, పద్మశాలి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ కేంద్ర కమిటీ సభ్యుడిగా, మంగళగిరి బ్రాంచ్ ప్రధాన కార్యదర్శిగా, పట్టణ పద్మశాలి బహుత్తమ సంఘం ఉపాధ్యక్షుడిగా కూడా సేవలందిస్తున్నారు.

కళా, సాహితీ రంగాల్లోనూ చురుకుగా ఉంటూ మంగళగిరి సాహితీ కళావేదిక కన్వీనర్‌గా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విద్యా, సామాజిక సేవా రంగాల్లో కూడా తన వంతు కృషి చేస్తూ పేద విద్యార్థులకు విద్యాబోధన, ఉచిత వైద్య శిబిరాల నిర్వహణలో పాలుపంచుకున్నారు.

మంగళగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్‌గా కూడా సేవలందించిన ధనుంజయరావు, ప్రస్తుతం వివిధ హోదాలలో ప్రజాసేవను కొనసాగిస్తూ టిడిపిలో కీలక నేతగా ఎదిగారు. పోలీస్ బ్యూరో సభ్యునిగా నియమించి నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ కు ధనుంజయరావు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభ్యున్నతికి మరింత కృషి చేస్తానని తెలిపారు .

## స్వీయ గణనలో పాల్గొనండి...వాస్తవ వివరాలకు సహకరించండి



ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్): జనాభా గణనలో భాగంగా ప్రజలకు స్వీయ గణన సదుపాయం కల్పించడం జరిగిందని జిల్లా ప్రిన్సిపాల్ సెన్సస్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ సి. యం. సాయి కాంత్ వర్మ తెలిపారు. స్వీయ గణన సదుపాయంలో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యమై వాస్తవ వివరాలు పొందుపరచుటకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 16 నుండి 30వ తేదీ వరకు స్వీయ గణన అందుబాటులో ఉంటుందన్నారు. స్వీయ గణన ద్వారా సమర్పించిన వివరాలను సంబంధిత ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు ధృవీకరిస్తారని స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకునేందుకు వీలుగా ఏప్రిల్ 16 నుండి ఏప్రిల్ 30 వరకు 15 రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. షెడ్యూల్ నిర్ణయించుకుని ఆ మేరకు జన గణనకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

16వ తేదీన మంత్రులు, ఎమ్మెల్యేలు, పంచాయతీ రాజ్ ప్రతినిధులు,
17వ తేదీన సచివాలయ సిబ్బంది, జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఇతర శాఖాధిపతుల కార్యాలయ సిబ్బంది,
18వ తేదీన ప్రముఖ వ్యక్తులు నమోదు చేస్తారు క్రీడాకారులు, కళాకారుల వంటి వ్యక్తులు,
19వ తేదీన స్వయం సహాయక సంఘాల సభ్యులు,
20వ తేదీన ఉపాధి హామీ పథకం కూలీలు, నమోదు చేస్తారు.
21వ తేదీన అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు,
22న కళాశాలలు, విశ్వవిద్యాలయ విద్యార్థులు
23న అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, ఆశా వర్కర్లు, ఏ. ఎన్. ఎం లు నమోదు చేస్తారు.
24న గిరిజన ప్రాంతాలు, వారపు సంతల వద్ద
25న పట్టణ ప్రాంతాల్లోని రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు, వృద్ధాశ్రమాలలో స్వీయ గణన
26వ తేదీన ప్రజల్లో అవగాహన కోసం జిల్లా కేంద్రంలో 'సెన్సస్ 5 కె రన్' నిర్వహణ ఉంటుంది.
27న పరిశ్రమలు, బ్యాంకులు, ప్రైవేటు సంస్థల సిబ్బంది
28న డ్వాక్రా సంఘాలకు రెండవ విడతగా స్వీయ నమోదు చేస్తారు,
29న పోలీస్ సిబ్బందికి స్వీయ నమోదు చేస్తారు
ముగింపు రోజైన 30వ తేదీన ఉపాధి హామీ కూలీలకు రెండవ విడతగా ఈ స్వీయ గణన చేయాలని, ఈ సౌకర్యం సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

జిల్లా వ్యాప్తంగా ఈ 15 రోజుల కార్యక్రమం సజావుగా సాగేలా అన్ని శాఖలు సమన్వయం తో పనిచేయాలని సూచించారు.

ప్రతి సచివాలయ పరిధిలో రోజుకు కనీసం 10 నుండి 20 మంది వ్యక్తులు స్వీయ గణన చేసుకునేలా సిబ్బంది ప్రోత్సహించాలనీ పేర్కొన్నారు. ప్రసార మాధ్యమాల ద్వారా ఈ కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించాలనీ సూచించారు.

శాఖాధిపతులు తమ పరిధిలోని సిబ్బంది అందరూ నిర్ణీత షెడ్యూల్ ప్రకారం స్వీయ గణన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలనీ కోరారు. ఈ స్వీయ గణన ప్రక్రియ పూర్తిగా స్వచ్ఛందమని, ఎటువంటి నిర్బంధం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. దేశాభివృద్ధిలో కీలకమైన ఈ జాతీయ కార్యక్రమంలో జిల్లా ప్రజలందరూ భాగస్వాములు కావాలని, డిజిటల్ పద్ధతిలో తమ వివరాలను నమోదు చేసుకుని జనగణనను విజయవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ మరియు ప్రిన్సిపల్ సెన్సస్ అధికారి అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్. ఎస్. కె. ఖాజావలి, గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, ముఖ్య ప్రణాళిక అధికారి పి. శేష శ్రీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## టిడిపిలో ప్రతి కార్యకర్తకు గుర్తింపు



- నిబద్ధతకు నిలువెత్తు విదర్శనం టీడీపీ
- టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎంపికైన లోకేష్ ఇతర సభ్యులకు శుభాకాంక్షలు
- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) : తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. బుధవారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. నూతనంగా పదవులు సాధించిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు తెలుగుదేశం పార్టీలో కష్టపడే ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో మూడు పార్టీలు ఉన్నాయని కొన్ని సమీకరణాల నేపథ్యంలో పదవులు రాకపోవచ్చు అని, అలాంటి వారికి తప్పకుండా న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి, యువ నేత నారా లోకేష్ ఆధ్వర్యంలో పార్టీలో కష్టపడే వారికి గుర్తింపు లభిస్తుందని చెప్పారు. తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన లోకేష్ కు , పోలీస్ బ్యూరో సభ్యులుగా ఎంపికైన ఎమ్మెల్యే గళ్ళా మాధవి, ఇతర సభ్యులకు ఈ సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు చిత్తశుద్ధికి, నిబబద్ధతకు నిలువెత్తు నిదర్శనమని చెప్పారు. అందరికీ గుర్తింపు లభిస్తుందనే విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలియజేశారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ గుర్తు చేశారు.

**ఇంటర్ విద్యార్థులకు శుభాకాంక్షలు**

ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు ఎమ్మెల్యే నసీర్ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉత్తమ ప్రమాణాలతో విద్యా వ్యవస్థ సాగుతుందని చెప్పడానికి ఈ ఫలితాలు నిదర్శనమని అన్నారు. ఇంటర్ పరీక్ష ఫలితాల్లో వెనుకబడిన వారు ఉంటే కుంగిపోవాల్సిన అవసరం లేదని, మరో అవకాశం ఎదురు చూస్తుంటుందని ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ తెలిపారు.

## 17నవిశ్వశాంతి మహాయజ్ఞం



తెనాలి(జర్నలిస్ట్ ఫైల్): కలియుగంలో ఆద్యాత్మిక చింతనతోనే జన్మకు సార్ధకత లభిస్తుందనే మహాసంకల్పంతొ, విశ్వశాంతి మహాయజ్ఞం నిర్వాహణకు ముహుర్తం నిర్ణయమైనట్లు ఆద్యాత్మిక సేవాకార్యక్రమాల నిర్వాహణలొ తమకంటూ ఓ ప్రత్యేకతను ఏర్పరుచుకున్న, హనుమాన్ భక్తులు, వుప్పల వరదరాజులు, బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలొ వివరాలు వెల్లడించారు. ఈనెల 17వ తేదీ, శుక్రవారం, చైత్రబహుళ అమావాస్య ఘడియలలొ, బోస్ రోడ్ లోని, శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆలయ ప్రాంగణంలొ, జగదంబ, వారాహీ సహిత, భువనేశ్వరీ, సుదర్శన, రుద్రహోమములతొ, విశ్వశాంతి మహాయజ్ఞం నిర్వహించ నున్నట్లు తెలిపారు. శ్రీవాసవీమాత సన్నిధానంలొ నిర్వహించే విశ్వశాంతి మహాయజ్ఞం భక్తులందరికోసమని, ఆద్యాత్మిక చింతనతొ కులాలకు అతీతంగా అందరూ పాల్గొన వచ్చని తెలిపారు.

ప్రతి భక్తుడు తమ వంతుగా అమ్మవారికి పసుపు కుంకుమలు, దోశెడు బియ్యం, యజ్ఞక్రతువులో,స్వయంగా సమర్పించేదుకు సమిధలు తెచ్చుకోవచ్చని అన్నారు. భక్తులందరిని విశ్వశాంతి యజ్ఞంలో భాగస్వాములను చేయడమే తమ లక్ష్యమన్నారు. యజ్ఞక్రతువు అనంతరం భక్తులందరికి అన్నసంతర్పణ ఉంటుందని, యావన్మంది భక్తులు పాల్గొని విశ్వశాంతి యజ్ఞ మహోత్సవంలొ తరించే భాగ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ప్రచార బ్రోచర్ ను ఆవిష్కరించారు.

## మంగళగిరిలో టీడీపీ శ్రేణుల సంబరాలు



మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పొలిట్ బ్యూరో, జాతీయ మరియు రాష్ట్ర కమిటీలను ప్రకటించగా, పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మంత్రి నారా లోకేష్ నియమితులైన నేపథ్యంలో మంగళగిరి నియోజకవర్గంలో టీడీపీ శ్రేణులు ఆనందోత్సాహాలతో సంబరాలు నిర్వహించారు. మంగళగిరి టీడీపీ కార్యాలయం డా. ఎంఎస్ఎస్ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని స్వీట్లు పంచుకుని, బాణాసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నారా లోకేష్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని,యువ నాయకత్వానికి ఇది పెద్ద గుర్తింపని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య మాట్లాడుతూ, నారా లోకేష్‌కు లభించిన ఈ పదవి ఆయన కృషికి గుర్తింపని తెలిపారు. పార్టీకోసం అహర్నిశలు శ్రమిస్తూ యువతను ఆకర్షిస్తున్న నారా లోకేష్ భవిష్యత్‌లో మరిన్ని అత్యున్నత పదవులు అధిరోహిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిస్తూ, టీడీపీకి ఇది కొత్త దశ ప్రారంభమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

## కదిరి అగ్ని ప్రమాదంపై మంత్రి సత్యకుమార్ దిగ్భ్రాంతి




**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** శ్రీ సత్యసాయి జిల్లా కదిరి మండలం కుమ్మరవాళ్లపల్లి గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.
ఘటనపై వెంటనే అధికారులతో మంత్రి మాట్లాడి పరిస్థితులను తెలుసుకున్నారు. ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందినట్లు, తలకు గాయమైన ఒకరిని అనంతపురం జీజీహెచ్‌కు తరలించినట్లు అధికారులు మంత్రికి వివరించారు.
ఇక 19 మంది గాయపడిన వారు కదిరి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. బాధితులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించి ప్రాణాలను కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## ఢిల్లీలో శ్రీవారి బ్రహ్మోత్సవాలకు పీవీఎన్ మాధవ్‌కు ఆహ్వానం



**విజయవాడ, (జర్నలిస్ట్ ఫైల్):** దేశ రాజధాని న్యూ ఢిల్లీలో నిర్వహించనున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌కు ఆహ్వానం అందింది. టీటీడీ ఢిల్లీ ఎల్ఏసీ ఛైర్మన్ వై. సుమంత్ రెడ్డి, టీటీడీ అధికారులు కలిసి ఈ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.
ఈ నెల 30వ తేదీ నుంచి మే 10వ తేదీ వరకు ఢిల్లీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఢిల్లీలో బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశ రాజధానిలో జరిగే ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.
విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పీవీఎన్ మాధవ్‌ను కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై కూడా చర్చించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు, స్థానిక బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ ప్రశిక్షణ మహాభియాన్ శిక్షణా తరగతులు




**గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్):** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ కార్యక్రమంలో భాగంగా గుంటూరు పశ్చిమ అసెంబ్లీ పరిధిలో శిక్షణా తరగతులు నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు సూచనల మేరకు, స్థానిక యోగి భవన్, ఆరండల్‌పేటలో మండల అధ్యక్షుడు వక్కలగడ్డ తిరుమలరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.
ఈ సందర్భంగా నిర్వహించిన 6వ కాలాంశం 'కార్య విస్తరణ -- బూత్ మేనేజ్మెంట్'కు బీజేపీ రాష్ట్ర మీడియా కో కన్వీనర్, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్ అధ్యక్షత వహించారు. ముఖ్య వక్త పాలపాటి రవికుమార్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే బాధ్యత కార్యకర్తలపై ఉందని తెలిపారు. పథకాల ప్రయోజనాలు కిందస్థాయి వరకు అందేలా కృషి చేయడం ద్వారా అంత్యోదయ సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టాలని సూచించారు.
పోలింగ్ బూత్ స్థాయిలో పార్టీ బలోపేతానికి బూత్ మేనేజ్మెంట్ కీలకమని, ఓటర్లను ప్రత్యక్షంగా కలుసుకుని వివరాలు సేకరించడం, కొత్త ఓటర్లను చేర్చడం ద్వారా పార్టీని ముందుకు తీసుకెళ్లాలని వివరించారు. బీఎల్ఏ-2 విధానాన్ని సమర్థంగా అమలు చేయాలని పిలుపునిచ్చారు.
అధ్యక్షత వహించిన వెలగలేటి గంగాధర్ మాట్లాడుతూ రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కార్యకర్తల కృషి కీలకమని పేర్కొన్నారు. కార్యకర్తల పనితీరును మెరుగుపరచడానికి ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి భజరంగ్ రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షురాలు మంత్రి సుగుణ, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు దారా అంబేద్కర్, మండల ప్రధాన కార్యదర్శి మంచళ్ళ అశోక్, పెద్దింటి కృష్ణ చైతన్య, పెమ్మరాజు సుధాకర్, అవంతిష్ జైన్, చేగు నాగేశ్వరరావు, మనోహర్, జితేంద్ర గుప్తా, జిల్లా కార్యవర్గ సభ్యులు గోవిందరాజుల రాజ్యలక్ష్మి, రమాదేవి, శ్రీకల్యాణి, ధనలక్ష్మి, సనత్ కుమార్, సురేష్, రమేష్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## కదిరి అగ్ని ప్రమాద బాధితులకు అండగా బీజేపీ



- బాధితులకు సహాయ సహకారాలు అందించాలని జిల్లా నేతలకు మాధవ్ ఆదేశం

**అమరావతి, (జర్నలిస్ట్ ఫైల్):** శ్రీ సత్యసాయి జిల్లాలోని కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లిలో జరిగిన గ్యాస్ సిలిండర్ పేలుడు ఘటనపై బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, వారి కుటుంబాలకు ధైర్యం కలగాలని ఆకాంక్షించారు. గాయపడిన వారికి ప్రభుత్వం అత్యుత్తమ వైద్య సేవలు అందించి ప్రాణాలు కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబాలకు తగిన ఆర్థిక సహాయం ప్రకటించాలని డిమాండ్ చేశారు.
ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని కోరుతూ, సోషల్ మీడియాలో జెలటిన్ స్టిక్స్ ఉన్నాయని వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. అవి నిజమైతే పేలుడు పదార్థాలను అక్రమంగా నిల్వ ఉంచిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ఘటన వెనుక నిర్లక్ష్యం లేదా అసాంఘిక శక్తుల ప్రమేయం ఉన్నా, సంబంధిత వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాధవ్ పేర్కొన్నారు. బీజేపీ తరఫున బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తామని స్పష్టం చేస్తూ, అవసరమైన సహాయ సహకారాలు అందించాల్సిందిగా జిల్లా పార్టీ నాయకులకు మాధవ్ ఆదేశాలు జారీ చేశారు.

# ఇంటర్‌లో 'ఎంజేపీ' సత్తా : మంత్రి సవిత

- జూనియర్ ఇంటర్ లో 97 శాతం
- సీనియర్ ఇంటర్ లో 94 శాతంతో బీసీ విద్యార్థుల ఉత్తీర్ణత
- జూనియర్ బైపీసీ, ఎంపీసీలో మొదటి, రెండు ర్యాంకులు బీసీ బిడ్డలవే
- రాష్ట్ర స్థాయి ఫలితాల కంటే ఎంజేపీ ఫలితాలే టాప్
- ప్రభుత్వ పరిధిలో సంస్థల్లో ఎంజేపీదే హవా...
- జూనియర్ లో ఫస్ట్ ప్లేస్ ... సీనియర్లలో సెకండ్ ప్లేస్
- విద్యార్థులకు, ఉపాధ్యాయ సిబ్బందికి మంత్రి సవిత అభినందనలు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఇంటర్ ఫలితాల్లో మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల విద్యార్థులు సత్తా చాటారు. ఫస్ట్ ఇంటర్ లో 97 శాతం, సెకండ్ ఇంటర్ లో 94 శాతంతో బీసీ బిడ్డలు ఉత్తీర్ణులయ్యారు. జూనియర్ బైపీసీ, ఎంపీసీలో స్టేట్ మొదటి రెండు ర్యాంకులు, సీఈసీలో స్టేట్ ఫస్ట్ ర్యాంకు ఎంజేపీ బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు సాధించడం విశేషం. జూనియర్ ఇంటర్ లో మూడు ఎంజేపీ గురుకులాలు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించగా, సీనియర్ ఇంటర్ లో ఏడు గురుకులాల వంద శాతం మేర ఫలితాలు సాధించాయి. వాటిలో మూడు గురుకులాలు సీనియన్, జూనియర్ ఇంటర్ లో వంద శాతం ఫలితాలు రాబట్టాయి. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉండే అన్ని రకాల విద్యా సంస్థల్లో ఇంటర్ ఫలితాల్లో జూనియర్ ఇంటర్ లో ఎంజేపీ గురుకుల విద్యార్థులు 97 శాతంతో మొదటి వరుసలో నిలిచారు. సీనియర్ ఇంటర్ లో 94 శాతంతో రెండో స్థానంలో నిలిచి ఔరా అనిపించుకున్నారు. రాష్ట్ర స్థాయి ఫలితాల కంటే ఎంజేపీ గురుకుల విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం అధికం ఉండడం విశేషం. ఇంటర్మీడియట్ ఫలితాలను రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ బుధవారం విడుదల చేశారు. జూనియర్ ఇంటర్ లో 77 శాతం, సీనియర్ ఇంటర్ లో 81 మంది శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఈ ఏడాది ఫిబ్రవరి 23 నుంచి ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు నెల రోజులు పాటు కొనసాగి, మార్చి 24వ తేదీతో ముగిశాయి. జూనియర్ ఇంటర్ పరీక్షలకు 5,10,307 మంది, సీనియర్ ఇంటర్‌కు 5,05,609 మంది మొత్తం 10,15,916 మంది హాజరయ్యారు.

**జూనియర్ బైపీసీలో 1, 2 స్టేట్ ర్యాంకులు ఎంజేపీవే... :** జూనియర్ ఇంటర్ లో ఎంజేపీ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. ఫస్ట్ ఇంటర్ లో 97 శాతంతో బీసీ గురుకుల విద్యార్థులు సత్తా చాటారు. 18 గురుకుల కళాశాలలకు చెందిన మొదటి సంవత్సరం పరీక్షలకు 1,728 మంది హాజరుకాగా, 1,663 మంది ఉత్తీర్ణత సాధించారు. ఫలితాలతో పాటు మూడు గ్రూపుల్లోనూ స్టేట్ ర్యాంకులు సాధించి ఎంజేపీ విద్యార్థినులు విజయ ఢంకా మోగించారు. బైపీసీలో అరికెలకు చెందిన సీహెచ్.శ్రీలక్ష్మి తేజస్విని 455 మార్కులకు 453 మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించింది. సీఈసీ గ్రూప్ లో అరికెలకు చెందిన పి.సురేఖ 500 మార్కులకు 496 మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ గా నిలిచింది. ఎంపీసీలో 470 మార్కులకు 467 మార్కులు సాధించిన ధర్మాన అనురాధ(నెల్లిమర్ల) స్టేట్ లో ద్వితీయ స్థానంలో నిలిచింది.

**సీనియర్ ఇంటర్ లో 94 శాతం :** సీనియర్ ఇంటర్ లోనూ ఎంజేపీ గురుకుల విద్యార్థులు ప్రతిభ చాటారు. 1,849 మంది విద్యార్థులు ద్వితీయ ఇంటర్ పరీక్షలు రాయగా, వారిలో 1,735 మంది ఉత్తీర్ణత సాధించారు. 94 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉండే విద్యా సంస్థల్లో ఎంజేపీ విద్యార్థులు రెండో స్థానంలో నిలిచారు. నెల్లిమర్లకు ఎంజేపీ గురుకులానికి చెందిన జి.ప్రియాంక ఎంపీసీలో 1000 మార్కులకు 992 మార్కులు సాధించింది. బైపీసీలో డోన్ కు చెందిన బి.శైలజ 987 మార్కులు, సీఈసీలో టేకులోడుకు చెందిన ఎం.హిమబిందు 975 మార్కులు, ఎంఈసీలో టేకులోడుకు చెందిన దీప్తి 969 మార్కులు సాధించింది.

**నూటికి నూరు... 3 గురుకులాలు :** మూడు ఎంజేపీ గురుకులాలు జూనియర్, సీనియర్ ఇంటర్ లో నూటికి నూరు ఫలితాలు సాధించాయి. సీనియర్, జూనియర్ ఇంటర్ పరీక్షలకు హాజరైన ఆముదాలవలస, ఆరికెల, నెరవాడ గురుకులాలకు చెందిన విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించడం విశేషం. ఇవే కాకుండా గుడిబండ, మోపిదేవి, నందలూరు, సోదాం కు చెందిన గురుకులాల విద్యార్థులు సీనియర్ ఇంటర్ లో వందకు వందశాతం ఫలితాలు రాబట్టారు.

**రాష్ట్ర స్థాయి కంటే ఎంజేపీ సత్తా :** రాష్ట్రస్థాయి ఫలితాల కంటే ఎంజేపీ గురుకులాల ఉత్తీర్ణతా శాతం అధికంగా ఉంది. జూనియర్ ఇంటర్ లో రాష్ట్ర స్థాయి ఫలితాలు 77 శాతం రాగా, ఎంజేపీలో 97 శాతం మేర రావడం గమనార్హం. సీనియర్ ఇంటర్ లో రాష్ట్రస్థాయి ఫలితాలు 81 శాతం రాగా, ఎంజేపీ విద్యార్థులు 94 శాతంతో సత్తా చాటారు. ప్రభుత్వ పరిధిలో నడిచే అన్ని విద్యా సంస్థల కంటే ఎంజేపీ గురుకులాలు జూనియర్ ఇంటర్ లో ప్రథమ స్థానంలో నిలిచాయి. సీనియర్ ఇంటర్ లో రెండో స్థానం సాధించాయి. జూనియర్ ఇంటర్ లో గతేడాది 92 శాతం రాగా, ఈ ఏడాది ఏకంగా 97 శాతం మేర ఫలితాలు రావడం విశేషం. సీనియర్ ఇంటర్ లో గతేడాది 97 శాతం రాగా, ఈ ఏడాది 94 శాతం ఫలితాలు వచ్చాయి.

**చంద్రబాబు, లోకేశ్ లక్ష్యం నెరవేరింది... : మంత్రి సవిత :** ఇంటర్ ఫలితాల్లో ఎంజేపీ గురుకుల విద్యార్థులు సత్తా చాటడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తంచేశారు. ఫస్ట్ ఇంటర్ లో 97 శాతం, సెకండ్ ఇంటర్ లో 94 శాతం ఫలితాలు సాధించినందుకు విద్యార్థులకు, ఉపాధ్యాయ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి 90 శాతానికి పైగా ఫలితాలు సాధిస్తూ, బీసీ బిడ్డలు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ లక్ష్యాన్ని నెరవేర్చారన్నారు. బీసీ బిడ్డలు అత్యున్నత స్థానాల్లో నిలవాలన్నది సీఎం చంద్రబాబు సంకల్పమన్నారు. విద్యతోనే సాధ్యమని నమ్మి, ఎంజేపీ, బీసీ హాస్టళ్ల అభివృద్ధికి రెండేళ్లలో పెద్దఎత్తున నిధులు కేటాయించారన్నారు. బీసీ బిడ్డలకు నాణ్యమైన భోజనం అందించాలన్న ఉద్దేశంతో సన్న బియ్యం అందజేస్తున్నారన్నారు. నాణ్యమైన ఆహారం, ఆరోగ్య రక్షణతో కూడిన విద్యను బీసీ బిడ్డలకు అందిస్తున్నామన్నారు.
కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో బీసీ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని కొనియాడారు. రాబోయే పదో తరగతి ఫలితాల్లోనూ ఇదే మాదిరిగా ఉత్తీర్ణత సాధిస్తామని మంత్రి సవిత ధీమా వ్యక్తంచేశారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు ముస్తాబవుతున్న నిడదవోలు

- క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రి కందుల దుర్గేష్



**నిడదవోలు (జర్నలిస్ట్ ఫైల్) :** ఈ నెల 18వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిడదవోలు పర్యటన ఖరారైన నేపథ్యంలో సంబంధిత పర్యటన ఏర్పాట్లను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ యుద్ధప్రతిపాదికన పర్యవేక్షించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ నరసింహ కిషోర్, జాయింట్ కలెక్టర్ మేఘా స్వరూప్ మరియు ఇతర ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను మంత్రి దుర్గేష్ స్వయంగా పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పలు కీలక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. పట్టణ స్వచ్ఛతలో భాగంగా స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొననున్నారని తెలిపారు. గాంధీనగర్ సమీపంలోని ఐ ఆస్పత్రి వద్ద ఉన్న మాలకోడు చెరువును పర్యాటక కేంద్రంగా, సుందరంగా తీర్చిదిద్దే పనులకు శంకుస్థాపన చేయనున్నారని వెల్లడించారు. నిడదవోలు పట్టణ మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా మురుగునీటి శుద్ధి ప్లాంట్‌కు ముఖ్యమంత్రి పునాదిరాయి వేయనున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ సభాస్థలిని, హెలీప్యాడ్ నిర్మాణ పనులను పరిశీలించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి తొలిసారిగా నిడదవోలు వస్తుండటంతో, ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు ఉండాలని అధికారులను ఆదేశించారు. వేసవి దృష్ట్యా సభకు వచ్చే ప్రజలకు తాగునీరు, నీడ వంటి కనీస సదుపాయాలు కల్పించాలని, ఎస్పీ ఆధ్వర్యంలో పటిష్ట భద్రత ఉండాలని సూచించారు. నియోజకవర్గంలోని మూడు మండలాల నుండి ప్రజలు, రైతులు, మహిళలు భారీ సంఖ్యలో తరలిరానున్నారని, అందుకు తగ్గట్టుగా రవాణా సౌకర్యాలను పర్యవేక్షించాలని అధికారులకు తెలిపారు. నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి పర్యటన ఒక మైలురాయిగా నిలుస్తుందని ఈ క్రమంలో ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ బహిరంగ సభను దిగ్విజయంగా పూర్తి చేయాలి" అని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు.
ఈ పర్యటనలో మంత్రి దుర్గేష్ వెంట జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ నరసింహ కిషోర్, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రాహుల్ మీనా, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, కొవ్వూరు ఆర్డీవో కె. ఆనందరావు, మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి, నిడదవోలు ప్రత్యేక అధికారి,పిడి ఏపిఎంఐపీ ఎ. దుర్గేష్, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి వి. శాంత మణి, కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్, ఆర్ ఎమ్ సి ఈ ఈ సాంబశివరావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు స్వాగతం...కపట రాజకీయాలు మానాలి

- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ బాజీ



**అమరావతి, (జర్నలిస్ట్ ఫైల్) :** భారత పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు నేడు చర్చకు వస్తున్న తరుణంలో కాంగ్రెస్ తీరుపై ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ బాజీ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. మహిళా రిజర్వేషన్ అంశంపై కాంగ్రెస్ కపట రాజకీయాలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలకు అండగా నిలబడాల్సిన బాధ్యత ఉన్న కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలు తమ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు కట్టుబడి పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. దేశ అత్యున్నత పదవిగా ద్రౌపది ముర్మును రాష్ట్రపతిగా నియమించడం, అలాగే కీలక ఆర్థిక శాఖ బాధ్యతలను నిర్మలా సీతారామన్కు అప్పగించడం మహిళల శక్తి, ప్రతిభకు నిదర్శనమని అన్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థలో మహిళలకు 50 శాతం ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా గ్రామీణాభివృద్ధికి బాటలు వేసినట్లు తెలిపారు. మహిళలకు అవకాశాలు కల్పిస్తే గ్రామీణ ప్రాంతాల్లో విద్య, ఆర్థిక అభివృద్ధి, నైపుణ్యాల పెంపు జరుగుతాయని, దాంతో వలసలు తగ్గి ప్రాంతీయ అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు.
"సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్" అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి కృషి చేస్తోందని ఆయన తెలిపారు. సమాజం, దేశం అభివృద్ధి చెందాలంటే మహిళల ప్రాతినిధ్యం తప్పనిసరి అని స్పష్టం చేశారు. దేశ రక్షణలోనూ మహిళల పాత్ర విశేషమని గుర్తుచేస్తూ, సైన్యంలో మహిళా అధికారుల సేవలను కొనియాడారు. చరిత్రలో ఝాన్సీ లక్ష్మీ బాయి, రాణి రుద్రమదేవిల వంటి వీరనారులను స్ఫూర్తిగా తీసుకుని నేటి మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అందరూ సాదరంగా ఆహ్వానించి, దేశ అభివృద్ధికి తోడ్పడాలని షేక్ బాజీ పిలుపునిచ్చారు.

## ఏపీ ఇంటర్ ఫలితాలు విడుదల.. బాలికలదే హవా

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఏపీ ఇంటర్మీడియట్ 2025-26 పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. మంత్రి నారా లోకేష్ ఈ ఫలితాలను విడుదల చేశారు. ఈ ఏడాది 10.50 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా.. ఫస్టియర్లో 77 శాతం మంది విద్యార్థులు (3,61,526) పాసవ్వగా.. సెకండియర్లో 81 శాతం మంది విద్యార్థులు (3,59,816) ఉత్తీర్ణులైనట్లు మంత్రి వెల్లడించారు. ఒకేషనల్ కోర్సుల్లో ఫస్టియర్ స్టూడెంట్స్ 61 శాతం పాసవ్వగా.. సెకండియర్లో 74 శాతం పాసైనట్లు మంత్రి వివరించారు.
బాలురు, బాలికల వారిగా చూస్తే.. ఇంటర్ ఫస్టియర్లో 72 శాతం బాలురు పాసవ్వగా.. 81 శాతం బాలికలు ఉత్తీర్ణులయ్యారు. సెకండియర్లో బాలురు 76 శాతం పాసవ్వగా.. 85 శాతం మంది బాలికలు పాసయ్యారు. గడిచిన 12ఏళ్లలో ఈ ఏడాది ఇంటర్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని మంత్రి అభినందించారు. విద్యార్థులు https://resultsbie.ap.gov.in వెబ్ సైట్లో హాల్ టికెట్ నంబర్ ఎంటర్ చేయడం ద్వారా ఫలితాలను పొందవచ్చు. లేదా వాట్సప్ లో 9552300009 నంబర్ కు హాయ్ అని మెసేజ్ చేసి, హాల్ టికెట్ నంబర్ ను పంపితే రిజల్ట్ నేరుగా వాట్సప్ కే వస్తుందని మంత్రి నారా లోకేష్ తెలిపారు. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేని విద్యార్థులు అధైర్యపడవద్దని సూచించారు. మరింత పట్టుదలతో శ్రమించి సప్లిమెంటరీలో మంచి మార్కులతో పాసవ్వాలని ఆకాంక్షించారు. ఈ సున్నితమైన సమయంలో విద్యార్థులకు తల్లిదండ్రులు, కళాశాల యాజమాన్యాలు, మద్దతివ్వాలని విజ్ఞప్తి చేసింది.

## కృష్ణపట్నం పోర్టు విస్తరణ పనులపై మంత్రి బీసీ జనార్దన్ సమీక్ష



**నెల్లూరు (జర్నలిస్ట్ ఫైల్) :** నెల్లూరు జిల్లాలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా 'అదానీ కృష్ణపట్నం' పోర్టును పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. పోర్టు విస్తరణ పనులపై చర్చించారు. కంటెయినర్ టెర్మినల్ పునరుద్ధరణ, మౌలిక సదుపాయాలపై మాట్లాడారు.
ఎగుమతి, దిగుమతి సామర్థ్యాలు పెంచే విధంగా పోర్టు విస్తరణ పనులు చేపట్టాలని మంత్రి సూచించారు. పోర్టు కార్యకలాపాలు పెరగడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. అంతకుముందు ముత్తుకూరు బస్టాండ్ సెంటర్‌లో 'అన్న క్యాంటీన్' ప్రారంభించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు.

# రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి 90రోజుల కార్యాచరణ ప్రణాళిక!

- క్రీడాకారులు, క్రీడారంగ నిపుణుల అభిప్రాయాలను సేకరిస్తాం
- స్పోర్ట్స్ హబ్ గా రాయలసీమ హామీకి కట్టుబడి ఉన్నాం
- జాతీయ, అంతర్జాతీయస్థాయి క్రీడాకారుల భేటీలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్



**తిరుపతి (జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి 90రోజుల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై తిరుపతి స్పోర్ట్స్ స్టేడియంలో జాతీయ, అంతర్జాతీయస్థాయి క్రీడాకారులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 3,132 కి.మీల మేర యువగళం పాదయాత్ర చేపట్టినపుడు యువత ఆశలు, ఆకాంక్షలు తెలిశాయన్నారు. రాయలసీమను స్పోర్ట్స్ హబ్ గా చేస్తానని ఇచ్చిన హామీ త్వరలో కార్యరూపం దాల్చుతుందన్నారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ఏం చేయాలనే విషయమై గతంలో భారత మహిళా క్రికెట్ జట్టుతో సమావేశమై వారి అభిప్రాయాలు తెలుసుకున్నానని పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీలో స్పోర్ట్స్ కోటా కింద 421మందికి పైగా ఉద్యోగాలు సాధించారని తెలిపారు. స్పోర్ట్స్ కోటా నుంచి వచ్చిన ఉపాధ్యాయుల ప్రతిభను క్రీడారంగ అభివృద్ధికి ఉపయోగించుకుంటామన్నారు. చంద్రబాబు గారి హయాంలోనే హైదరాబాద్ లో స్పోర్ట్ విలేజ్ ఏర్పాటైందన్నారు. ఇక్కడ నుంచే జాతీయ, అంతర్జాతీయస్థాయి క్రీడాకారులు వచ్చారని తెలిపారు. 90రోజుల యాక్షన్ ప్లాన్ లో రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి వం-ల్డ్ క్లాస్ బెస్ట్ మెకానిజం తయారుచేద్దామని పిలుపునిచ్చారు. అట్టడుగు స్థాయి నుంచి క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని తెలియజేశారు. తిరుపతిలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో శాప్ ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన క్రికెట్ మైదానం చాలా బాగుందని, దీని నిర్వహణకు కార్పొరేట్ కంపెనీల సహకారం తీసుకుంటామని తెలిపారు. ఎన్నో సమస్యలు ఎదుర్కొని తమ ప్రతిభతో రాణిస్తోన్న జ్యోతి యర్రాజీ, శ్రీచరణి వంటి మహిళా క్రీడాకారిణులకు చేయూత నందిస్తామని తెలిపారు.

**ఫిట్నెస్ మెరుగుపరిచే చర్యలు చేపడతాం :** రాష్ట్రంలోని బాలలకు ఫిట్ నెస్ లేకపోవడం క్రీడల్లో వెనుకబాటుకు ప్రధాన కారణంగా గుర్తించామన్నారు. దీనిని అధిగమించేందుకు ప్రభుత్వ చర్యలతోపాటు తల్లిదండ్రుల సహకారం అవసరం అన్నారు. వ్యక్తిగతంగా కాకుండా వ్యవస్థీకృతంగా క్రీడాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. విశాఖ, విజయవాడ, తిరుపతి గ్రోత్ కారిడార్ల పరిధిలో క్రీడారంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు తయారుచేస్తున్నామని వెల్లడించారు. క్రీడాకారులకు ఉద్యోగాల భర్తీలో న్యాయం జరిగేలా పారదర్శకత పాటిస్తున్నామన్నారు. క్రీడాకారులు అభిప్రాయాలన్నింటినీ డాక్యుమెంటేషన్ చేసి, 90రోజుల కార్యాచరణ ప్రణాళిక సిద్ధంచేస్తామని మంత్రి ప్రకటించారు. ఈ భేటీలో అంతర్జాతీయ మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీరాజ్, షట్లర్ పివి సింధు, అర్జున అవార్డు గ్రహీత కరణం మల్లీశ్వరి, అథ్లెట్ యర్రాజీ జ్యోతి, బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కిడాంబి శ్రీకాంత్ నమ్మాళ్వార్, ఇల్లూరి అజయ్ కుమార్ రెడ్డి (బ్లైండ్ క్రికెట్), పంగి కరుణ కుమారి (బ్లైండ్ క్రికెట్), ముసునూరి రోహిత్ లలిత్ బాబు (చెస్), షేక్ అర్షద్ (పారా సైక్లింగ్), కిల్లాక లలిత (పారా అథ్లెటిక్స్), తమిరి సూర్య చరిష్మ (బ్యాడ్మింటన్), తిరుమూరి గణేష్ మణిరత్నం (ఆర్చరీ), దండు పూజ (బ్యాడ్మింటన్), పి.శివారెడ్డి (ఖోఖో), ఇ. రజని (హాకీ), నవ్య కందేరి (బ్యాడ్మింటన్), కె.ద్వారకనాథ్ రెడ్డి (బాస్కెట్ బాల్), శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పాల్గొన్నారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467